సమాజ నిర్మాణంలో గురువుల పాత్ర కీలకం



గురువులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

మియాపూర్ : సమాజ నిర్మాణంలో గురువుల పాత్ర కీలకమని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. మియాపూర్ డివిజన్ పరిధిలోని జయప్రకాశ్ నారాయణ నగర్ కమ్యూనిటీ హాల్‌లో పురస్కరించుకుని గురుపూజోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించి మెమోంటోలను అందజేశారు.అనంతరం మాట్లాడుతూ...తల్లిదండ్రుల తర్వాత మనం ఎక్కువగా నేర్చుకునేది గురువులనుండేనని, మన జీవణ ప్రమాణానికి దిశా నిర్దేశం గురువులేనన్నారు. కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, శేరిలింగంపల్లి విద్యాధికారి వెంకటయ్య పాల్గొన్నారు.

అధికారులతో డీసీ సమీక్ష



చందానగర్: చందానగర్ సర్కిల్ పరిధిలో రెవెన్యూ, శానిటేషన్ అధికారులతో గురువారం ఉపకమిషనర్ శశిరేఖ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆస్తి పన్ను చెల్లింపులు, వ్యాపార సముదాయాలకు ట్రేడ్ లైసెన్స్ చెల్లింపులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ట్రేడ్ లైసెన్స్ చెల్లించని వారిపై నోటీసులు అందించాలన్నారు. మీ సేవా దరఖాస్తులను పరిశీలించాలన్నారు. సమావేశంలో ఏఎంసీలు, టీఐలు, బిల్‌కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

హెచ్‌సీయూలో నేడు విద్యార్థి సంఘం ఎన్నికలు



రాయదుర్గం: హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీలో విద్యార్థి సంఘం ఎన్నికల ప్రక్రియ తుది దశకు చేరుతోంది. శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు హెచ్‌సీయూ క్యాంపస్‌లో పోలింగ్ నిర్వహణకు ఏర్పాట్లు చేశారు. విద్యార్థులకు తమ తమ విభాగాల్లో ఓటు హక్కును వినియోగించుకోవ డానికి తగిన ఏర్పాట్లు చేశారు. పోలింగ్ అనంతరం సాయంత్రం బ్యాలెట్‌బాక్సులను ఓట్ల లెక్కింపు కేంద్రానికి తరలిస్తా రు. అనంతరం రాత్రి అక్కడే ఉంచి శనివారం ఉదయం 9 గంటలకు ఓట్ల లెక్కింపును క్యాంపస్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆడిటోరియంలో ప్రారంభించి ఫలితాలను అన్నింటిని పూర్తి చేశాక అధికారికంగా ప్రకటించేందుకు ఏర్పాట్లు చేశారు.

మత్స్యకారుల ప్రత్యేక పూజలు



గంగమ్మను పూజిస్తున్న మత్స్యకారులు

జిన్నారం (పటాన్‌చెరు): జిన్నారం పట్టణ పరిధిలోని మంగంపేట భామన చెరువు, గన్దేవాని, దొరవాణి చెరువులు బుధవారం అర్ధరాత్రి కురిసిన భారీ వర్షానికి నిండుకుండలా మారాయి. చెరువుల్లో నీటిమట్టం గరిష్ట స్థాయికి చేరడంతో గ్రామ మత్స్యకార సంఘం అధ్యక్షుడు రాజు ఆధ్వర్యంలో సభ్యులు గంగమ్మ తల్లికి పసుపు కుంకుమలు వేసి ప్రత్యేక పూజలు చేశారు. చెరువులు జలకళలు సంతరించుకోవడంతో ఈ ఏడు పంటలు బాగా పండుతాయని సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు రఘు, గణేష్, సత్యనారాయణ, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

హుండీ లెక్కింపు

పటాన్‌చెరు టౌన్: ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని రుద్రారంలోని గణేష్ గడ్డ దేవస్థానం హుండీని గురువారం దేవదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ రంగారావు, ఆలయ ఈఓ లావణ్య సమక్షంలో లెక్కించారు. 78 రోజులకు రూ.24 లక్షల 46 వేలు వచ్చినట్లు ఈఓ లావణ్య , జూనియర్ అసిస్టెంట్లు ఈశ్వర్‌లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. హుండీ ఆదాయంతో పాటు అన్నదానం హుండీ ఆదాయం రూ. ఒక లక్ష 14 వేలు వచ్చిందని, వచ్చిన ఆదాయాన్ని దేవాలయం అభివృద్ధికి ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు సమకూర్చునున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో అర్చకులు సంతోష్ జోషి, జగదీశ్వర్ స్వామి, చంద్రశేఖర్, అయ్యప్ప, సతీష్, పోలీసులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

శేరిలింగంపల్లి హుడా ట్రేడ్ సెంటర్ కాలనీలో..





వాన.. హైరానా

శేరిలింగంపల్లి: శేరిలింగంపల్లిలో బుధవారం రాత్రి కురిసిన కుండపోత వర్షానికి కాలనీలు, రోడ్లు జలమయమయ్యాయి. ముఖ్యంగా శేరిలింగంపల్లి ఆలిండ్ పరిశ్రమ ముందు భాగంలోని జాతీయ రహదారిపైకి భారీగా వరద వచ్చి ట్రాఫిక్ స్తంభించింది.

- శేరిలింగంపల్లి హుడా ట్రేడ్ సెంటర్ కాలనీలోని గాంధీ ఎస్టేట్ డి బ్లాక్ సెల్లార్‌లోకి భారీగా వరద నీరు చేరింది. అదే విధంగా శ్రీనివాస ఆనందం ఆపార్టుమెంట్ సెల్లార్‌లోకి కూడ వరద నీరు భారీగా వచ్చి కార్లు మునిగిపోయాయి.
- లింగంపల్లి రైల్వే స్టేషన్ 6వ ప్లాట్ ఫారం నుంచి భెల్ ఎంఐజీ కాలనీకి వెళ్ళే రోడ్డులోని కల్వర్టు పైనుంచి వరద ప్రవాహం కొనసాగింది.
- శేరిలింగంపల్లిలోని వరద ప్రవాహం కొనసాగిన ప్రాంతాల్లో స్థానిక కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్ జీహెచ్‌ఎంసీ ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పర్యటించారు.



పరిశీలిస్తున్న కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్ తదితరులు

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: ఎమ్మెల్యే

గచ్చిబౌలి: వర్షాకాలంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడిగాంధీ సూచించారు. శేరిలింగంపల్లి జంట సర్కిళ్ల పరిధిలోని గచ్చిబౌలి, శేరిలింగంపల్లి, కొండాపూర్, చందానగర్, హఫీజ్‌పేట్, మియాపూర్ డివిజన్లలోని కాలనీలు, బస్తీలలో ఆయన గురువారం విస్తృతంగా పర్యటించారు. అనంతరం మాట్లాడుతూ అత్యవసరమైతేనే ఇంటి నుంచి బయటకు రావొద్దని, ప్రతి ఒక్కరూ విధిగా స్వీయ రక్షణ చర్యలు పాటించాలని ఆయన సూచించారు. పలు అపార్ట్‌మెంట్ సెల్లార్లలోకి వరద నీరు వచ్చి చేరిందని, అంతటా మోటార్లు పెట్టి సెల్లార్ల నీటిని తొలగిస్తున్నామన్నారు. జీహెచ్‌ఎంసీ, హైడ్రా, జలమండలి అధికారులంతా అప్రమత్తంగా ఉండాలని సూచించామన్నారు. కార్యక్రమంలో ఈఈ శిరిష,డీఈ ఆనంద్, శ్రీదేవి, ఏఈ భాస్కర్ పాల్గొన్నారు.

హఫీజ్‌పేట్‌లో పర్యటించిన కాంగ్రెస్ నేత

చందానగర్ : హఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలోని రామకృష్ణనగర్‌లో శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్ గురువారం పర్యటించారు. బుధవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి కాలనీలోని రోడ్లు, సెల్లార్‌లలోకి వరద నీరు రావడంపై హైడ్రా సిబ్బంది, స్థానికులతో కలిసి ఆయన పరిశీలించారు.



స్థానికులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

యువత దేశాభివృద్ధిలో భాగం కావాలి



రక్తదాన శిబిరంలో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్‌రావు

మియాపూర్: ప్రధాని మోదీ స్ఫూర్తితో యువత దేశాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు పిలుపునిచ్చారు. ప్రధాని జన్మదినాన్ని పురస్కరించుకుని మియాపూర్ ఆర్‌బీఆర్ కాంప్లెక్స్ వద్ద బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని రాంచందర్ రావు, ఎమ్మెల్సీ అంజిరెడ్డి ప్రారంభించారు. ఈఅధిక సంఖ్యలో యువతీ, యువకులు పాల్గొని రక్తదానం చేశారు. రాంచందర్ రావు మాట్లాడుతూ.. దేశ ప్రజల కోసం మోదీ ఎన్నో సంస్కరణలు, సంక్షేమ పథకాలను తీసుకువచ్చారన్నారు. గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి, నాయకులు రాధకృష్ణ యాదవ్, రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి మహిపాల్ రెడ్డి పాల్గొన్నారు.

యువమోర్చా ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

కూకట్‌పల్లి: ప్రధాని జన్మదినాన్ని పురస్కరించుకొని సేవా పక్షం కార్యక్రమంలో భాగంగా గురువారం కూకట్‌పల్లి బీజేపీ కార్యాలయం వద్ద యువమోర్చా ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి బీజేపీ జిల్లా ఇన్‌చార్జి మల్లారెడ్డి హాజరై మాట్లాడారు. సేవా కార్యక్రమాల్లో యువత భాగస్వాములవ్వాలన్నారు. బీజేపీ అసెంబ్లీ ఇన్‌చార్జి మాధవరం కాంతారావు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు హాజరై రక్తదానం దాతలను అభినందించారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాయినేని సూర్యప్రకాష్‌రావు, అర్కనపల్లి సూర్యారావు, అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర్‌రావు, డివిజన్ అధ్యక్షులు అనంత నాగరాజు, వంశీరెడ్డి, యువమోర్చా నాయకులు హరిప్రసాద్, ఈ. సాయిప్రసాద్, తిరుపతి రెడ్డి, క్రాంతి కుమార్, దారా సాయి తదితరులు పాల్గొన్నారు.



రక్తదానం కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ఇన్‌చార్జి మల్లారెడ్డి, మాధవరం కాంతారావు

సదుపాయాల కల్పనకు నిరంతరం కృషి



నిజాంపేట్: కాలనీల్లో వసతుల కల్పనకు నిరంతరం కృషి చేస్తానని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్‌రెడ్డి అన్నారు. గురువారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 2వ డివిజన్ సింహపురి కాలనీలో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజా అవరాలకు అనుగుణంగా

కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్‌రెడ్డి

మౌలిక సదుపాయల కల్పనకు నిరంతరం కృషి చేస్తున్నామని అన్నారు. త్వరితగతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులకు సూచించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ చిట్ల దివాకర్, ఎన్ఎంసీ జనరల్ సెక్రటరీ కొలన్ జీవన్‌రెడ్డి, వీరబాబు, ఆదిరెడ్డి, నారాయణరెడ్డి, వాసు, ఆంజనేయవర్మ, శ్రీనివాస్, రఫాత్, ప్రశాంత్‌రెడ్డి, సందీప్, మహేష్, కాలనీ అధ్యక్షులు నర్సింహారెడ్డి, బాల్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి, శ్రీనివాసరావు, రామ్‌కుమార్, సత్యనారాయణరావు, శ్రీనివాస్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్‌తో కార్పొరేట్ వైద్య సేవలు

ఎంపీ ఈటల రాజేందర్

కుత్బుల్లాపూర్: సీఎంఆర్‌ఎఫ్‌తో కార్పొరేట్ వైద్య సేవలు అందుతాయని ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. కొంపల్లికి చెందిన ప్రేమావతికి బీజేపీ అసెంబ్లీ కో కన్వీనర్ పొత్తూరి శివాజీ రాజు రూ.15వేల ఆర్థిక సహాయం అందజేశారు. అంతే కాకుండా ఎంపీ ద్వారా మంజూరైన రూ.60 వేల సీఎంఆర్‌ఎఫ్‌చెక్కును గురువారం అందజేవారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ. ప్రభుత్వ పథకాలను అర్హులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మాధురి, సత్యనారాయణ పాల్గొన్నారు.

అధికారులకు అవసరమైతే ఫోన్ చేయండి..

చందానగర్ : భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ఎలాంటి విపత్తులు (వరద ముంపు, రోడ్లపై వర్షపు నీరు నిలిచిన, విద్యుత్ సరఫరాలో అంతరాయం, చెట్లు విరిగి పడ్డా, రోడ్డుపై గుంతలు ఏర్పడ్డ, ట్రాఫిక్ సమస్య) వచ్చిన వెంటనే ప్రత్యేక టీంలను సంప్రదించవచ్చు. చందానగర్ సర్కిల్ 21లో అధికారుల ఫోన్ నెంబర్లు ఇవే..

శేరిలింగంపల్లి జోన్ జనల్ కమిషనర్ : 9154931424
చందానగర్ సర్కిల్ 21 ఉపకమిషనర్ : 912002020
సూపరింటెండెంట్ ఇంజనీర్ : 8978026758
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ : : 9963025505
చందానగర్ డీఆర్‌ఎఫ్ టీమ్–48 : 8712406829
మార్షల్ : 7606833322
ఎస్ఎఫ్ఓ : 8712407181
రీజినల్ ఫైర్ ఆఫీసర్ : 9949991088

ప్రభుత్వ బడుల్లో గుణాత్మక విద్య

జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు



తరగతి గదిలో విద్యార్థులను ప్రశ్నలు అడుగుతున్న డీఈఓ

పటాన్‌చెరు టౌన్: ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో విద్యార్థులకు గుణాత్మక విద్యను అందిస్తామని జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఇస్నాపూర్, రుద్రారం ప్రభుత్వ పాఠశాలను గురువారం ఆయన ఆకస్మికంగా సందర్శించారు. తరగతి గదులను తిరిగి పరిశీలించి, గణితం బోధిస్తున్న అధ్యాపకులు సుందర్ రావు తరగతిని గమనించి విద్యార్థులకు పలు ప్రశ్నలు అడిగారు. విద్యార్థులు చురుగ్గా సమాధానాలు చెప్పడంతో డీఈఓ అభినందించారు. విద్యార్థులకు వారంలో మూడు రోజులు కచ్చితంగా గుడ్డును అందించాలన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

మానవ విలువలపై అవగాహన

దుండిగల్: మానవ విలువలు అనేవి దయ, నిజాయితీ, ప్రేమ, శాంతి వంటి మానవులకు సహజంగా ఉండే ప్రాథమిక నైతిక లక్షణాలని, అవి సమాజానికి, వ్యక్తికి మంచితనాన్ని పెంపొందిస్తాయని కొచ్చిఁయూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ సునీల్ కుమార్ అన్నారు. దుండిగల్‌లోని మర్రి లక్ష్మణ్ రెడ్డి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్ కళాశాలలో ఏఐసీటీఈ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు నిర్వహించనున్న ప్రపంచ మానవ విలువలపై అవగాహన సదస్సు గురువారం ప్రారంభమైంది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడారు. విలువలనేవి వ్యక్తి యొక్క ప్రవర్తనను, ఉద్దేశాలను నిర్దేశిస్తాయని, జీవితంలో ఏం ముఖ్యమో నిర్ణయించడానికి సహాయపడతాయని అన్నారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ పి శ్రీధర్, నిర్వాహకులు డాక్టర్ శ్రీనివాస్ గుప్తా, డా. ఇస్రత్ మీరా, చాముండేశ్వరి, డాక్టర్ వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఫ్లీచ్ ఇండియా–ఎఫ్‌డీడీఐ మధ్య ఒప్పందం

రాయదుర్గం: ఫుట్‌వేర్ డిజైన్ అండ్ డెవలప్‌మెంట్ ఇన్‌స్టిట్యూట్(ఎఫ్‌డీడీఐ)–హైదరాబాద్ ఆధ్వర్యంలో నిర్వహించే జాతీయ సదస్సు, ప్రదర్శనపై ఒప్పందాన్ని కుదుర్చుకున్నారు. ఫ్లీచ్ ఇండియాతో ఎఫ్‌డీడీఐ అధికార బృందం కలిసి అవగాహన చేసుకున్నారు. అందులో భాగంగా గచ్చిబౌలి డివిజన్‌లోని ఖాజాగూడలోని ఫ్లీచ్ ఇండియా ఫౌండేషన్ కార్యాలయంలో గురువారం ఒప్పందం కుదిరింది. ఒప్పంద అంగీకార పత్రాలపై ఫ్లీచ్ ఇండియా ఫౌండేషన్ చైర్‌పర్సన్ డాక్టర్ తేజస్విని యార్లగడ్డ, ఎఫ్‌డీడీఐ–హైదరాబాద్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ తేజ్ లోహిత్‌రెడ్డి సంతకాలు చేశారు. రాయదుర్గంలోని ఎఫ్‌డీడీఐ క్యాంపస్‌లో నవంబర్ 28–30 తేదీలలో నిర్వహించనున్న జాతీయ సదస్సు, ప్రదర్శనపై చర్చించి దాన్ని విజయవంతం చేసే అంశాలపై వారిద్దరు చర్చించారు.



రేడియల్ రోడ్డు మూసివేత

రామచంద్రాపురం(పటాన్‌చెరు): తెల్లాపూర్ ముఖద్వారం వద్ద రేడియల్ రోడ్డు వద్ద పెద్ద ఎత్తున వర్షపు నీరు చేరడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఏళ్లుగా ఈ సమస్య ఉన్నప్పటికీ అధికారులు పరిష్కారించకపోవడంతో స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రేడియల్ రోడ్డు నిర్మాణ సమయంలో రోడ్డు పక్కన వర్షపు నీరు వేళ్లే కాల్వను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయకపోవడంతో సమస్య జఠిలంగా మారింది. బుధవారం రాత్రి కురిసిన వర్షానికి రోడ్డు పూర్తిగా జలమయం కావడంతో పాటు గుంతలమయంగా తయారయింది. అందులో ద్విచక్ర వాహనదారులు కింద పడిపోవడంతో గురువారం అధికారులు ఆరోడ్డును తాత్కాలికంగా మూసేసి ట్రాఫిక్‌ను మళ్లించారు. అధికారులు వానాకాలంలో నామమాత్రంగా చర్యలు తీసుకోవడం తప్ప ఏమి చేయడం లేదని స్థానికులు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి సమస్యను పరిష్కారించాలని స్థానికులు కోరుతున్నారు.



తాత్కాలికంగా మూసివేసిన రోడ్డు

వరదను పరిశీలించిన హైడ్రా కమిషనర్



నీరు నిల్చి ఉన్న ప్రాంతాన్ని పరిశీలిస్తున్న హైడ్రా కమిషనర్ రంగనాథ్

గచ్చిబౌలి: హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ వద్ద ఓల్డ్ ముంబాయి హైవేపై వరద నీరు నిలిచిన ప్రాంతాలను హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ గురువారం రాత్రి పరిశీలించారు. గత ఆదివారం, బుధవారం భారీగా కురిసిన వర్షాలకు చెరువులు నిండిపోవడంతో నీరంతా రోడ్డు మీదకు వచ్చిందని అధికారులు వివరించారు.

- హెచ్‌సీయూ ఎదురుగా రోడ్డు దాటేందుకు అవకాశం లేని పరిస్థితులు ఉన్నాయి. దీంతో గచ్చిబౌలి నుంచి లింగంపల్లి వెళ్ళే మార్గంలో భారీగా వరద నీరు నిలిచిపోయింది. అక్కడ భూగర్భంలో ఉన్న పైపులు పూడుకుపోయి బ్లాక్ అవ్వడంతో ఇబ్బంది ఏర్పడిందని అధికారులు కమిషనర్‌కు వివరించారు. రోబోటిక్ యంత్రాలను వెంటనే తెప్పించి పైపులు క్లియర్ చేయాలని సూచించారు. లేని పక్షంలో రహదారిని తవ్వి నీటిని ఎదుటివైపు రోడ్డు దాటించాలన్నారు. అయితే యుద్ధప్రాతిపదికను పనులు పూర్తి చేసి రహదారి దెబ్బతినకుండా జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. అప్పటి వరకు ఎప్పటి నీరు అప్పుడు నిరంతరంగా ఇంజన్లతో తోడించాలన్నారు. రహదారిపై నీరు నిలవకుండా తాత్కాలిక ఉపశమన చర్యలు కొనసాగించాలన్నారు ట్రాఫిక్ జామ్ అవ్వకుండా చూడాలని హైడ్రా కమిషనర్ ఆదేశించారు. హైడ్రా ఆర్‌ఎఫ్ఓ జయప్రకాశ్, ఎస్ఎఫ్ఓ సతీష్ అక్కడి పరిస్థితిని కమిషనర్‌కు వివరించారు.

మాదాపూర్: నీటి మునిగిన ప్రాంతాలను హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ గురువారం పరిశీలించారు. మాదాపూర్‌లోని అమర్ సొసైటీ, దుర్గం చెరువులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుర్గం చెరువులో నీటి మట్టం తగ్గించాలని, నీటిమట్టం పెరగడంతో ఎగువన ఉన్న అమర్ సొసైటీ, అనేక కాలనీలకు వరదనీరు పోటెత్తుతోందని అన్నారు. చెరువు నీటిమట్టం తగ్గిస్తే కొంతవరకు సమస్య పరిష్కారమవుతుందని పేర్కొన్నారు. ఈ విషయాన్ని ఇరిగేషన్, జీహెచ్‌ఎంసీ అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని తెలిపారు. క్లౌడ్ బరస్ట్‌తో అనూహ్యంగా గంట వ్యవధిలోనే 15 సెంటీమీటర్లకుపైగా వర్షం పడటంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయని, ఆ పరిస్థితులను తట్టుకునే విధంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని సూచించారు.

ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలి

ఆల్విన్‌కాలనీ: హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని సమతానగర్ కాలనీ నుంచి ప్రగతి నగర్‌కు వెళ్లే మెయిన్ రోడ్ నిత్యం ట్రాఫిక్ సమస్యతో ఇబ్బంది పడుతున్నారు. దీంతో ట్రాఫిక్, హార్టికల్చర్, ఎలక్ట్రికల్ డిపార్టుమెంట్‌లతో కలిసి హైదర్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నే శ్రీనివాసరావు గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ట్రాఫిక్ సమస్యను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో భాగ్యనగర్ ఎలక్ట్రికల్ ఏఈ దయానంద్, ట్రాఫిక్ ఏఎస్ఐ ప్రభాకర్, జీహెచ్‌ఎంసీ ఎలక్ట్రికల్ లైన్‌మెన్ సుధాకర్, హార్టికల్చర్ విభాగం దాసు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి అధికారులతో కలిసి పర్యటిస్తున్న కార్పొరేటర్ నార్నే శ్రీనివాసరావు

నాటి నైజాం.. నేటి మోదీ పాలన ఒక్కటే



సమావేశంలో మాట్లాడుతున్న వీరయ్య

నిజాంపేట్: నాటి నైజాం పాలన, నేటి మోదీ సర్కార్ పాలనలో తేడా ఏమీ లేదని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు ఎస్. వీరయ్య అన్నారు. గురువారం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవ సభ నిర్వహించారు. కార్యక్రమానికి హాజరై ఆయన మాట్లాడారు. పరేడ్‌గ్రౌండ్ సభలో కేంద్రమంత్రి రాజనాథ్ సింగ్ అన్ని అబద్ధాలే మాట్లాడారన్నారు. విమోచన దినం అనేది పెద్ద అబద్ధం అని, ట్రంప్ పెత్తనం చేస్తుంటే మోదీ తల వంచుకుంటున్నారని విమర్శించారు. కేంద్ర మంత్రులకు దేశ భక్తులుగా చెప్పుకునే అర్హత లేదని, అది దేశ ద్రోహుల గ్యాంగ్ అని అన్నారు. హైదరాబాద్ పోరాటంలో బీజేపీ ఆనవాళ్లులేవని, నాటి రజాకార్లకు, నేటి ఆర్‌ఎస్ఎస్ కార్యకర్తలకు పెద్ద తేడా లేదన్నారు.

స్వస్థ్ నారి - సశక్తి పరివార్‌ను సద్వినియోగం చేసుకోవాలి

మూసాపేట: మహిళల ఆరోగ్య పరిరక్షణ, శక్తీకరణ ఉద్దేశించిన 'స్వస్థ్ నారి–స్వశక్తి పరివార్ అభియాన్' కార్యక్రమాన్ని గురువారం మూసాపేట జనతానగర్ యూపీహెచ్‌సీలో ఘనంగా ప్రారంభించారు. కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్ హాజరై మాట్లాడారు. మహిళల ఆరోగ్యంపై అవగాహన కల్పించేందుకు చేపడుతున్న ఈ యజ్ఞం ప్రతి ఇంటికి చేరాలని ఆయన కాంక్షించారు. ఈ శిబిరంలో డెంటల్, గైనకాలజీ విభాగాలకు చెందిన నిపుణులు సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో యూపీహెచ్‌సీ డాక్టర్ సంధ్య, వైద్య సిబ్బంది, బీజేపీ సీనియర్ నాయకులు మల్లేష్ గౌడ్, ఐలయ్య, కిషోర్, సతీష్ చారి, శోభారాజన్, డి. శ్రీనివాస్, కృష్ణ యాదవ్, శ్రీకాంత్, ఉమా తదితరులు పాల్గొన్నారు.

అంతరాయం లేకుండా తాగునీరు అందిస్తాం

కార్పొరేటర్ సబిహా బేగం

మోతీనగర్: అంతరాయం లేకుండా ప్రజలకు తాగునీరు అందిస్తామని కార్పొరేటర్ సబిహాబేగం అన్నారు. అల్లాపూర్ డివిజన్ పరిధిలోని ఆర్.జి.నగర్ సి బ్లాక్‌లో రూ.10.20 లక్షల వ్యయంతో 100 ఎంఎం డయా డీఐ వాటర్ సప్లై పైపులైన్ పనులను గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఇంటి నెంబర్ 207 నుంచి 221 వరకు, 669 నుంచి 671 వరకు, 215 నుంచి 223 వరకు స్థానిక ప్రజలకు తాగునీరు నిరంతరాయంగా అందించేందుకు వాటర్ సప్లై పైపులైన్ పనులను ప్రారంభించామని తెలిపారు. అదే విధంగా డివిజన్ పరిధిలో మౌలిక వసతులు అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో సయ్యద్ రియాజ్, రాంబాబు, షమ తదితరులు పాల్గొన్నారు.

సాక్షి
మీరు వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, శ్రద్ధాంజలి, వర్ధంతి, జయంతి,
వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, నోటీసులు, బహిరంగ ప్రకటనలు
మొదలగు అన్ని రకాల ప్రకటనలు సాక్షి దినపత్రిక కొరకు సంప్రదించండి.
9912225462